నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | JANAGAON | పేజీలు PAGES : 8



తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దేవరుప్పులలో సాయంత్రం 5 గంటల సమయంలో బారులు తీరిన ఓటర్లు



జనగామ మండలం శామీర్‌పేటలో తొలిసారి ఓటేసిన యువతి




స్టేషన్‌ఘన్‌పూర్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు

# పోలింగ్ ప్రశాంతం

## జిల్లాలో పోటెత్తిన ఓటర్లు



- పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు
- జనగామ సెగ్మెంట్‌లో 83.34 శాతం పోలింగ్
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో 76.25 శాతం
- పాలకుర్తిలో 81.23 శాతం నమోదు
- 2018 ఎన్నికలతో పోలిస్తే జనగామ, పాలకుర్తిలో తగ్గిన ఓటింగ్ శాతం
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో పెరుగుదల
- పోలింగ్ సరళిని పరిశీలించిన బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎర్రబెల్లి, పల్లా, కడియం

- లోపలి పేజీల్లో

శాసనసభకు గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి సెగ్మెంట్ల పరిధిలోని 861 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. తొలుత మందకొడిగా ప్రారంభమై 9 గంటల తర్వాత ఊపందుకుంది. మునుపెన్నడూ లేనివిధంగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. జనగామ సెగ్మెంట్‌లో 83.34 శాతం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 76.25 శాతం, పాలకుర్తిలో 81.23 శాతం పోలింగ్ నమోదైంది. 2018 ఎన్నికలతో పోలిస్తే జనగామ, పాలకుర్తి అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ శాతం కొంత మేరకు తగ్గగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పెరిగింది. 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు, పోస్టల్, సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయ, ఉద్యోగులు ముందుగానే ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతంలో కొంత తేడా కనిపించింది. పోలింగ్ సరళిని బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎర్రబెల్లి దయాకర్‌రావు,పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపులో ఫలితాలు వెల్లడికానున్నాయి.

-జనగామ, నవంబర్ 30 (నమస్తేతెలంగాణ)

# కొమ్మూరి కొడుకు ఓవరాక్షన్



జనగామలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై లాఠీచార్జీ చేస్తున్న పోలీసులు

- జనగామలోని అంబేద్కర్‌నగర్ పోలింగ్ కేంద్రం వద్ద హల్‌చల్
- పోలింగ్ సమయం ముగిసిన తర్వాత కేంద్రం లోపలికి వెళ్లేందుకు యత్నం
- గేటు తీయాలని పోలీసులపై ఒత్తిడి.. లోపలికి అనుమతించిన ఆర్వో
- అభ్యంతరం తెలిపి ఆందోళనకు దిగిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు
- కేంద్రానికి చేరుకొని పోలీసులను నిలదీసిన అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణ.. బీఆర్‌ఎస్ కార్యకర్తలపై లాఠీఛార్జి



ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు